

డిజిటల్ ప్రచార వాహనాన్ని ప్రారంభిస్తున్న సీపీ శ్రీనివాస్ రెడ్డి



నీలిమ ఆస్పత్రిలో యోగా దినోత్సవంలో పాల్గొన్న వైద్యులు, సిబ్బంది



రౌండ్ టేబుల్ పాఠశాలలో యోగాసనాలు వేస్తున్న బీజేపీ నాయకులు



బసవతారకం ఆస్పత్రిలో యోగా చేస్తున్న వైద్య సిబ్బంది

ప్రజారక్షణ, నేర నియంత్రణే లక్ష్యంగా..

నగరంలో డిజిటల్ ప్రచార వాహనం

హెచ్‌సీఎస్సీ ఆధ్వర్యంలో ప్రారంభించిన సీపీ కొత్తకోట

హైదరాబాద్ సిటీ, జూన్ 21(ఆంధ్రజ్యోతి): ప్రజారక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ, నేరనియంత్రణే లక్ష్యంగా ప్రజలను అప్రమత్తం చేయడానికి హైదరాబాద్ సిటీ పోలీసులు శ్రీకారం చుట్టారు. హైదరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (హెచ్‌సీఎస్సీ) కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ (సీఎస్ఆర్)లో భాగంగా హెచ్‌సీఎస్సీ హైదరాబాద్ సిటీ పోలీస్ సంయుక్త ఆధ్వర్యంలో డిజిటల్ ప్రచార వాహనాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఆడియో, డిజిటల్ వీడియోలతో ప్రజలను అప్రమత్తం చేసేవిధంగా ఈ వాహనం ద్వారా సిటీ కమిషనరేట్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ప్రచారం చేయనున్నారు. ఈ వాహనాన్ని బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి హెచ్‌సీఎస్సీ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ట్రాఫిక్‌రూల్స్, మహిళా భద్రత, నేర నియంత్రణ, డ్రగ్స్ మహమ్మారి, సైబర్ సెక్యూరిటీ, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అంశాలపై డిజిటల్ ప్రచారం కల్పిస్తారు. నగరంలోని అన్ని కూడళ్లలో వాహనం నిలిపి, ప్రజలకు అర్థమయ్యేలా వినూత్న రీతిలో అవగాహన కల్పించడానికి సమాయత్తం అవుతున్నట్లు సీపీ తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ సీపీ విక్రమ్‌సింగ్ మాన్, హెచ్‌సీఎస్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

సకాలంలో ఆస్తి పన్ను చెల్లించాలి

యూసఫ్‌గూడ, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): ఆస్తి పన్ను బకాయిదారులు ఈ నెల 30లోపు అపరాధ రుసుం లేకుండా చెల్లించాలని యూసఫ్‌గూడ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సేవా ఇస్లావత్ కోరారు. ఆస్తి పన్ను వసూలుపై శుక్రవారం యూసఫ్‌గూడ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 30 వరకు అదనపు రుసుం లేకుండా పన్ను చెల్లించే అవకాశం ఉందన్నారు. ఒక వేళ చెల్లించని పక్షంలో జూలై 1 నుంచి 2 శాతం అదనపు రుసుం చెల్లించాలని, ప్రతినెలా 2శాతం అదనపు రుసుం పెరుగుతుందన్నారు.

జూలై 1న జాతీయ బంజారా సమ్మేళనం

పంజాగుట్ట, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): గోర్ నంగారా బేరి లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్.హెచ్.పీ.ఎస్) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బంజారా భాషగ్వార్‌బోలిని రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో చేర్పించడానికి జూలై 1న రవీంద్రభారతిలో జాతీయ బంజారా సమ్మేళనం నిర్వహిస్తున్నామని సమితి వ్యవస్థాపకుడు, జాతీయ అధ్యక్షుడు డాక్టర్ తెజావత్ బెల్లయ్య నాయక్ తెలిపారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూలై 1న నిర్వహించనున్న సమ్మేళనంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం విక్రమార్క, మంత్రులు, దేశంలోని 15 రాష్ట్రాల నుంచి బంజారా నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో సమితి రాష్ట్ర అధ్యక్షుడు భూక్యకోట్యానాయక్, మూడవత్ రాంబాల్ నాయక్, కైలాస్‌నాయక్, అశోక్‌నాయక్, అజ్మీరస్వామినాయక్, రామావత్ సక్రు నాయక్ పాల్గొన్నారు.

నిర్వహణ కమిటీ

జాతీయ బంజారా సమ్మేళనం నిర్వహణ కమిటీ కన్వీనర్‌గా తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు మూడవత్ రాంబల్‌నాయక్, కో కన్వీనర్లుగా బానోత్ రమేష్‌నాయక్, రామావత్ సక్రునాయక్, అశోక్‌నాయక్, ధారావత్ బిక్షం, రాణా ప్రతాప్‌నాయక్ నియమితులయ్యారు.

మాదిగలు ఏకం కావాలి : మోత్కుపల్లి

పంజాగుట్ట, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో మాదిగల ఉనికి లేకుండా చేయాలని సీఎం ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింహులు ఆరోపించారు. మాదిగశక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూరి సురేందర్ సన్నీ ఆధ్వర్యంలో శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో మాదిగ శక్తి సుస్థిర లక్ష్యాల కరపత్రాన్ని ఓయూ ప్రొఫెసర్ కాశీంతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి యువకుడు జాతి నిర్మాణం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో అజయ్, సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ల అజయ్, భూషిపాక గణేష్, మోరె ప్రభాకర్, లింగంపల్లి మనోజ్, కూరపాటి ఆంజనేయులు, డాక్టర్ సంజీవ్ నాయక్, పినపాటి రజని, పవన్ కుమార్, ఎం.నారాయణ, వేంకటేశ్వర ప్రసాద్, కల్లెపల్లి రవి, నాగుల కిరణ్ బాబు, నాగుల అనిల్ బాబు, భీమ్ ఆర్మీ (భారత్ ఏక్తా మిషన్) రాష్ట్ర అధ్యక్షుడు వనం మహేందర్, ప్రధాన కార్యదర్శి చలపతి రావు, తుమ్మల చిరంజీవి, రవికుమార్ పాల్గొన్నారు.

పైపులైన్ పనులు పూర్తి చేయాలి

బేగంపేట, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): ప్రకాశ్‌నగర్ ఎస్సీ, బీసీ కమ్యూనిటీ హాల్ నుంచి చేపట్టిన వర్షపునీటి పైపులైన్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కార్పొరేటర్ టి.మహేశ్వరి అధికారులను కోరారు. శుక్రవారం జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుమారు ఏడు లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన పైపులైన్ నిర్మాణం పూర్తయితే బస్తీలో వర్షం నీరు నిలవదన్నారు. పనుల్లో నాణ్యత ఉండాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో నాయకులు టి.శ్రీహరి, పాల్గొన్నారు.

వైద్యం కోసం సాయం చేయాలంటూ మోసం

యూసఫ్‌గూడ, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): తల్లికి ఆపరేషన్ చేయించేందుకు డబ్బులు కావాలని ఓ వ్యక్తిని నమ్మించి మోసం చేసిన సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మెహదీపట్నానికి చెందిన పి.కాళిదాస్ తన తల్లి శారదకు వైద్యం చేయించేందుకు ఉస్మానియా ఆస్పత్రికి వెళ్లాడు. అతడికి దినేష్ అనే వ్యక్తి ఫోన్ చేసి తన తల్లికి అర్జెంటుగా ఆపరేషన్ చేయించాలని, మధురానగర్ వచ్చి కలవాలని కోరాడు. దీంతో మధురానగర్ వచ్చిన కాళిదాస్... దినేష్‌ను కలిశాడు. ఆపరేషన్ కోసం లక్ష రూపాయలు ఖర్చవుతుందని, సాయం చేయాలని కోరాడు. నమ్మిన కాళిదాస్ బంధువులు, స్నేహితుల వద్ద రూ.46 వేలు డబ్బు తెప్పించి దినేష్‌కు ఇచ్చాడు. కారు తీసుకువస్తానంటూ వెళ్లిన దినేష్ తిరిగి రాలేదు. అతడి కోసం వెతికినా ఫలితం లేకపోవటంతో మోసపోయానని గ్రహించిన కాళిదాస్‌మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

దక్కన్ చాయ్ ఔట్‌లెట్లను విస్తరిస్తున్నాం!

బంజారాహిల్స్, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): దక్కన్ ఛాయ్ ఔట్‌లెట్లను విస్తరించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు సంస్థ ప్రతినిధులు శ్రీనివాసరావు, వీరన్న వెల్లడించారు. బంజారాహిల్స్ రాడిసన్ హోటల్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ, ఏపీ, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల్లో 250 ఔట్‌లెట్లు ఉన్నట్టు చెప్పారు. కొత్తగా వ్యాపార రంగంలోకి వచ్చే వారితో పాటు యువ పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం పలుకుతున్నామన్నారు. 1000 ఔట్‌లెట్ల ఏర్పాటు ద్వారా సుమారు 2 వేల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వివరించారు. ఆర్ట్ ఆఫ్ టీ మేకింగ్ కోర్సు ద్వారా యువతకు శిక్షణ అందించనున్నట్లు వారు పేర్కొన్నారు.

సైబర్ నేరస్థుడి అరెస్టు

మాదాపూర్, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్ పోలీసులు సైబర్ నేరస్థుడ్ని అరెస్టు చేసి రూ.20 వేలు స్వాధీనం చేసుకున్నారు. గణేష్ మోరే అనే వ్యక్తి తన బ్యాంక్ అకౌంట్ నుంచి రూ.43 వేలు విత్‌డ్రా కావడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు ఉప్పుగూడకు చెందిన జైపాల సుభాష్‌కుమార్ డబ్బు తస్కరించినట్టు గుర్తించి అరెస్టు చేశారు. అతని వద్ద రూ.20 వేలు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.

ఘనంగా యోగా వేడుకలు

బంజారాహిల్స్, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. బీజేపీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. రౌంట్‌టేబుల్ పాఠశాలలో బీజేపీ నాయకులు యోగా వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. అనంతరం యోగాసనాలు వేసి చూపించారు. బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రిలో యోగా డే వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. ఉదయం జరిగిన ప్రత్యేక శిబిరంలో వైద్యులు, సిబ్బంది, రోగుల బంధువులు యోగాసనాలు వేశారు. ముఖ్య అతిథులుగా యాడ్ లైఫ్ నేచురోపతి వైద్యుడు డాక్టర్ ఉదయ్‌కుమార్, బసవతారకం ఆస్పత్రి సీఈఓ కే.కృష్ణయ్య, మెడికల్ డైరెక్టర్ టీఎస్.రావు పాల్గొన్నారు.

మధురానగర్‌లో

పంజాగుట్ట, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): మధురానగర్ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కమ్యూనిటీ హాల్ ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరిగాయి. యోగా గురువులు నాగేశ్వరరావు, నరసింహనాయుడు, రాధలు యోగ సాధకులతో ఆసనాలు వేయించారు. నిత్య జీవితంలో యోగ ఎలా ఉపయోగపడుతుందో వివరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోడె సాంబశివరావు, మన్నే కల్యాణ్ చక్రవర్తి, కోశాధికారి ఉప్పలయ్య, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత

ఎర్రగడ్డ, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): యోగ సాధనతో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని ప్రముఖ యోగా గురువు దీపక్ బంధు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఎర్రగడ్డలోని సంస్కార్ ది లైఫ్ స్కూల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులకు యోగా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాను అలవాటు చేసుకుంటే అన్నివిధాలా మంచిదని, మానసిక ప్రశాంతత, రోగనిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. యోగాలో ప్రావీణ్యం కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ ఫౌండర్, సీఈవో ఏ.మోహన వంశీ, ప్రిన్సిపల్ మధుమతి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. ఎర్రగడ్డలోని నీలిమ ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బంది యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నీలిమ శ్రీనివాస్ మాట్లాడుతూ యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. మొదట్లో కష్టంగా అనిపించినా అలవాటు చేసుకుంటే దానివల్ల వచ్చే లాభాలు అనేకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్, సిబ్బంది అశోక్, వెంకటేష్ పాల్గొన్నారు.



యోగా చేస్తున్న డాక్టర్ ఏవీ.గురవారెడ్డి, డాక్టర్ భవాని

యోగాతో ఒత్తిడి దూరం

హైదరాబాద్ సిటీ, జూన్ 21 (ఆంధ్రజ్యోతి) : వైద్యులు యోగాను జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా ఒత్తిడిని దశలవారీగా అదుపులో ఉంచుకోవచ్చని కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ ఏవీ.గురవారెడ్డి తెలిపారు. ఇంటర్నేషనల్ యోగా డే సందర్భంగా శుక్రవారం బేగంపేట్‌లోని కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రిలో యోగా గురు శ్రీరామ ఆధ్వర్యంలో వైద్యులు యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో డాక్టర్ భవానీ పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

21 కిలోలు స్వాధీనం

హైదరాబాద్ సిటీ, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): గంజాయి విక్రయిస్తున్న ముఠాలోని ఆరుగురు సభ్యులను ఎస్ఆర్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్ఆర్‌నగర్ పోలీసుస్టేషన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, డీఐ జానకి రాములు వివరాలు వెల్లడించారు. అమీర్‌పేట ఏసీబీ హోటల్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న మంచిర్యాలకు చెందిన మహ్మద్ అబ్దుల్ కలాం అలియాస్ బన్నీ (21), బొమ్మెర జాన్సన్ (23), కరీంనగర్, ధర్మపురికి చెందిన మొలుగూరి నవీన్(24)ను గస్తీ బృందం గుర్తించి అదుపులోకి తీసుకుని గంజాయి స్వాధీనం చేసుకుంది. వారిచ్చిన సమాచారంతో మలక్‌పేట, సలీంనగర్‌లోని ఇంటిపై దాడి చేసి మంచిర్యాల జిల్లా మేదరిపేటకు చెందిన సులవ సురేష్ (38), దండేపల్లికి చెందిన మామిడిపల్లి రాజేష్ (37), తూర్పుగోదావరి జిల్లా కొంతమూరుకు చెందిన కోనూరి సతీష్ (40)ను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 21.4 కిలోల గంజాయి, 6 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వీరందరూ ఒడిశాకు చెందిన అశోక్, మహారాష్ట్రకు చెందిన కొందరి వద్ద గంజాయి కొనుగోలు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.



స్వాధీనం చేసుకున్న గంజాయితో పోలీసులు



ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

హైటెక్స్‌లో రైస్ ఎగ్జిబిషన్ ప్రారంభం

మాదాపూర్, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన మూకాంబికా రైస్ అండ్ గ్రెయిన్‌టెక్ ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్‌ను శుక్రవారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. 120 దేశాలకు చెందిన రైస్, గ్రెయిన్‌మెషినరీ కంపెనీలు పాల్గొన్నాయి. మూడు రోజుల పాటు ఎగ్జిబిషన్ కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.


ఖాతాదారులకు నాణ్యమైన సేవలందించాలి

పంజాగుట్ట, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): ఖాతాదారులకు నాణ్యమైన సేవలందించాలని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ సర్కిల్ సీజీఎం రాజేష్ కుమార్ అన్నారు. రాజ్‌భవన్ రోడ్డులో ఎస్‌బీఐ కాప్ సెక్యూరిటీస్ నూతన బ్రాంచ్‌ను ఎస్‌బీఐ సెక్యూరిటీస్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ సురేష్ శుక్లాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారుల సౌకర్యార్థం త్వరలో కేపీహెచ్‌బీ, సికింద్రాబాద్‌లో బ్రాంచ్‌లు అందుబాటులోకి వస్తాయని అన్నారు. కార్యక్రమంలో జోనల్ మేనేజర్ (బ్రోకింగ్) బాలాజీ, జోనల్ మేనేజర్ (సేల్స్) జగన్మోహన్ రెడ్డి, రీజినల్ మేనేజర్ (సేల్స్) వరేశ్ ముండెల్, రీజినల్ మేనేజర్ (బ్రోకింగ్) నవాజ్ అలీ, అధికారులు, పాల్గొన్నారు

హాస్టళ్లలో సౌకర్యాలు మెరుగుపర్చాలి

● వార్డెన్లు అందుబాటులో ఉండాలి ● కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

హైదరాబాద్ సిటీ, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): విద్యా సంవత్సరం ప్రారంభమైనందున హాస్టళ్లలో విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలను మెరుగుపర్చాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం ప్రభుత్వ వసతి గృహాల నిర్వహణపై వార్డెన్లు, నాలుగో తరగతి సిబ్బందికి ఒకరోజు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలో విద్యా వ్యవస్థ బాగుంటుందనే నమ్మకంతో తల్లిదండ్రులు తమ పిల్లలను జ్యోతిబాపూలే లాంటి వసతి గృహాలకు పంపిస్తున్నారన్నారు. జిల్లాలో 50 సంక్షేమ హాస్టళ్లుండగా.. అందులో 7 వేలకు పైగా విద్యార్థులు ఉన్నారని, వసతిగృహాల్లోని సంక్షేమఅధికారులు సామాజిక బాధ్యతగా పనిచేస్తూ పిల్లలకు క్రమశిక్షణ, మంచి ఆహారం, నాణ్యమైన విద్య అందించి వారి ఎదుగుదలకు కృషి చేయాలన్నారు. విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్, వసతి, సౌకర్యాలు అందేలా చూడాలన్నారు. హాస్టళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. వృత్తి నిబద్ధతతో పనిచేసే అధికారులకు ప్రోత్సాహకాలు అందిస్తామని, నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వసతి గృహాలకు చిన్నచిన్న మరమ్మతులు ఉంటే.. వెంటనే ప్రతిపాదనలు పంపిస్తే నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. అనంతరం ఐసెట్‌లో రాష్ట్రస్థాయిలో 2వ ర్యాంకు సాధించిన దారుల్‌షిఫా బీసీ కళాశాల, బీసీ హాస్టల్ విద్యార్థి జెల్లా భరత్, ఇంటర్ మొదటి సంవత్సరంలో 959 మార్కులు సాధించిన యాకుత్‌పురా బీసీ కాలేజీ బీసీహాస్టల్ విద్యార్థి ఎన్.అభిషేక్, పదిలో 9.5 జీపీఏ సాధించిన గోల్కొండ బీసీహాస్టల్ విద్యార్థి బోయిన ప్రభాకర్, 9.2 జీపీఏ సాధించిన వీఎస్‌నగర్ బీసీహాస్టల్ విద్యార్థి జాడే విశాల్, 9.0 జీపీఏ సాధించిన ఫలక్‌నుమా విద్యార్థిని కుమారి ఆదిలక్ష్మి, 9.0 జీపీఏ సాధించిన గోల్కొండ బీసీ హాస్టల్ విద్యార్థి వి.గణేష్‌ను, ఆయా హాస్టల్ వార్డెన్లు జ్యోతి, విజయలక్ష్మి, నర్మదా, రేణుకను కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, డీఆర్‌ఓ వెంకటాచారి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి జి.ఆశన్న, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ బిర్జిస్ ఉన్నిసా, యాకుత్‌పురా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆయేషా, వసతి గృహాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



నీట్ పరీక్షను రద్దు చేయాలని కాంగ్రెస్ తలపెట్టిన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి పి.విజయారెడ్డి (బంజారాహిల్స్, ఆంధ్రజ్యోతి)



ఆలయ నిర్వాహకులకు ఆశీర్వచనం చేస్తున్న వేద పండితులు

సన్నిధానంలో ముగిసిన వేడుకలు

బంజారాహిల్స్, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): ఫిలింనగర్ దైవ సన్నిధానంలో నాలుగు రోజులుగా జరుగుతున్న వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ముగిశాయి. ఉదయం దేవతామూర్తులకు చక్రస్నానం నిర్వహించి పూర్ణాహుతి చేశారు. సాయంత్రం ఊంజల్‌సేవ, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలు పూర్తయ్యాయి. ఆలయ నిర్వాహకులు పరుచూరి గోపాలకృష్ణ, కాజా సూర్యనారాయణ తదితరులకు వేదపండితులు ఆశీర్వచనం చేశారు.

రిజర్వేషన్లపై పట్నా హైకోర్టు తీర్పును వ్యతిరేకిస్తున్నాం!

పంజాగుట్ట, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): బీహార్ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీల రిజర్వేషన్లు రద్దు చేస్తున్నట్టు పట్నా హైకోర్టు తీర్పు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, వివిధ బీసీ సంఘాల నాయకులతో కలిసి మాట్లాడారు. బీహార్‌లో సమగ్ర కుల గణన నిర్వహించిన తర్వాత రిజర్వేషన్లు పెంచితే తప్పేంటని ప్రశ్నించారు. సమావేశంలో జేఏసీ కన్వీనర్ ఉప్పరి శేఖర్ సగర, సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, విద్యార్థి, యువజన సంఘాల జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్, కనకాల శ్యాం కుర్మ, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఎస్.దుర్గ గౌడ్ పాల్గొన్నారు.

బోనాల ఉత్సవ కమిటీల్లో శివసత్తులకు ప్రాతినిథ్యం కల్పించాలి

హైదరాబాద్, జూన్ 21 (ఆంధ్రజ్యోతి) : ఆషాడబోనాల జాతర నిర్వహణకు ఏర్పాటు చేసే ఉత్సవ కమిటీల్లో శివసత్తులకు ప్రాతినిథ్యం కల్పించాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను శివసత్తుల సంక్షేమ సంఘం అధ్యక్షురాలు జోగిని శ్యామల విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సచివాలయంలో మంత్రిని శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఆషాడ బోనాల్లో ప్రజలు, శివసత్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా బోనాలు నిర్వహించాలని కోరారు. శివసత్తులకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయాలన్నారు. బోనాల ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటుతున్న శివసత్తుల సంక్షేమ సంఘానికి ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలని

లాల్‌దర్వాజ బోనాల నిర్వహణకు స్పెషల్ ఆఫీసర్‌ను నియమించాలి

హైదరాబాద్, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): లక్షలాది మంది భక్తులు పాల్గొనే లాల్‌దర్వాజా మహంకాళి బోనాల పండుగ నిర్వహణకు దేవాదాయ శాఖ నుంచి ప్రత్యేక అధికారిని నియమించాలని ఆలయఫోర్‌మెన్ కమిటీ చైర్‌పర్సన్ పి.సురేందర్ ముదిరాజ్, సి.శివకుమార్ యాదవ్‌లు రాష్ట్రపర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును కోరారు. కొంతకాలం నుంచి భక్తులు సమర్పించిన కట్నకానుకల వ్యవహారంలో భారీ ఎత్తున గోల్‌మాల్ జరిగిందని, ఈ విషయంలో పలు పర్యాయాలు దేవాదాయ శాఖ అధికారులు నోటీసులు పంపినప్పటికీ ఆదాయ-వ్యయాల వివరాలు సమర్పించకుండా సెల్ఫ్ కమిటీ సభ్యులు అటు ప్రభుత్వాన్ని, ఇటు కోర్టును తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు. బ్లాక్ లిస్టుల పేరుతో ఆలయానికి వచ్చే భక్తులను బెదిరింపులకు గురిచేస్తున్నారని తెలిపారు. బోనాల వేడుకల నిర్వహణపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి కృష్ణారావు దేవాదాయ శాఖ కమిషనర్‌ను ఆదేశించారు.



జిల్లా కలెక్టర్ అనుదీప్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న యాక్షన్ ఎయిడ్ ప్రతినిధులు

ఒంటరి మహిళలకు పింఛన్ రూ.5వేలకు పెంచాలి : సుమతి

అడ్డగుట్ట, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): ఒంటరి మహిళలకు పింఛన్ రూ.5వేలకు పెంచాలని కోరుతూ యాక్షన్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ అనుదీప్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంస్థ కో-ఆర్డినేటర్ సుమతి మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన ఒంటరి మహిళందరినీ గుర్తించి రూ.5000లు పెన్షన్ పెంచాలని, ఒంటరి మహిళలకు గృహ హక్కులు, బీమా, భూమి హక్కులు కల్పించడంతోపాటు జీవనోపాధి కల్పించాలని కోరుతూ వినతిపత్రంలో పేర్కొన్నారు. అదేవిధంగా హైదరాబాద్ జిల్లా అధికారి అఖిలేశ్వర్‌రావును కలిసి వినతిపత్రాన్ని సమర్పించామన్నారు. కలెక్టర్‌ను కలిసినవారిలో సుష్మ పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ సమీపంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ డేవిడ్ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. ఘట్‌కేసర్ - చర్లపల్లి రైల్వే స్టేషన్ మార్గమధ్యలో గుర్తుతెలియని 35 ఏళ్ల వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల సమాచారం మేరకు సికింద్రాబాద్ రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గూడ్స్ రైలు కింద పడి వృద్ధురాలు..

అరవై ఏళ్లు ఉన్న ఓ వృద్ధురాలు గూడ్స్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన అమ్ముగూడ రైల్వే స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. అమ్ముగూడ రైల్వే స్టేషన్ సమీప ప్రాంతంలో గుర్తుతెలియని 60ఏళ్ల వృద్ధురాలు సికింద్రాబాద్ నుంచి నిజామాబాద్ వైపు వెళ్లే గూడ్స్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



వినూత్న ప్రచారానికి సిద్ధంగా ఉన్న డిజిటల్ ప్రచార వాహనాన్ని ప్రారంభిస్తున్న సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి

ప్రజారక్షణ, నేర నియంత్రణే లక్ష్యంగా.. నగరంలో డిజిటల్ ప్రచార వాహనం

- హెచ్‌సీఎస్సీ ఆధర్యంలో ప్రారంభం

హైదరాబాద్ సిటీ, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): ప్రజారక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ, నేరనియంత్రణే లక్ష్యంగా ప్రజలను అప్రమత్తం చేయడానికి హైదరాబాద్ సిటీ పోలీసులు శ్రీకారం చుట్టారు. హైదరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (హెచ్‌సీఎస్సీ) కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ (సీఎస్ఆర్)లో భాగంగా హెచ్‌సీఎస్సీ, హైదరాబాద్ సిటీ పోలీస్ సంయుక్త ఆధ్వర్యంలో డిజిటల్ ప్రచార వాహనాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఆడియో, డిజిటల్ వీడియోలతో ప్రజలను అప్రమత్తం చేసేవిధంగా ఈ వాహనం ద్వారా సిటీ కమిషనరేట్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ప్రచారం చేయనున్నారు. ఈ వాహనాన్ని బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి హెచ్‌సీఎస్సీ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ట్రాఫిక్ రూల్స్, మహిళా భద్రత, నేర నియంత్రణ, డ్రగ్స్ మహమ్మారి, సైబర్ సెక్యూరిటీ, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అంశాలపై డిజిటల్ ప్రచారం కల్పిస్తారు. నగరంలోని అన్ని కూడళ్లలో వాహనం నిలిపి, ప్రజలకు అర్థమయ్యేలా వినూత్న రీతిలో అవగాహన కల్పించడానికి సమాయత్తం అవుతున్నట్లు సీపీ తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ సీపీ విక్రమ్‌సింగ్ మాన్, హెచ్‌సీఎస్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.



మైలార్‌గడ్డ చౌరస్తా వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డును ఏర్పాటుచేసిన ట్రాఫిక్ పోలీసులు

మైలార్‌గడ్డ వద్ద ప్రమాదాల నివారణకు చర్యలు

- ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు

బౌద్ధనగర్, జూన్21(ఆంధ్రజ్యోతి): మైలార్‌గడ్డ చౌరస్తా వద్ద ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకుంటామని చిలకలగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఆంధ్రజ్యోతి దిన పత్రికలో ప్రచురితమైన 'ప్రమాదాలకు కేరాఫ్ మైలార్‌గడ్డ చౌరస్తా' అనే కథనానికి ట్రాఫిక్ పోలీసులు స్పందించారు. శుక్రవారం సాయంత్రం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, సిబ్బందితో కలిసి మైలార్‌గడ్డ చౌరస్తాను పరిశీలించారు. ఆ ప్రాంతంలో ప్రమాద హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో రాత్రుళ్లు ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు తనదృష్టికి తీసుకువచ్చారని, ప్రమాదాల నివారణకు తగిన చర్యలు చేపట్టామన్నారు. మైలార్‌గడ్డ చౌరస్తాలో ట్రాఫిక్ కానిస్టేబుల్స్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేసే విషయంలో జీహెచ్ఎంసీ అధికారులను సంప్రదిస్తున్నామని తెలిపారు.

ఘనంగా యోగా దినోత్సవం

అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు లష్కర్‌లో ఘనంగా జరిగాయి. శారీరక, మానసిక ప్రశాంతత కోసం సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ నియోజకవర్గాల్లో యోగా దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, వివిధ సంస్థల్లో అధికారులు, ప్రముఖులు యోగాసనాలు వేసి యోగా దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. పికెట్ గార్డెన్‌లో జరిగిన యోగా వేడుకల్లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ ముఖ్య కార్యనిర్వహణాధికారి డి.మధుకర్ నాయక్, హెల్త్ సూపరింటెండెంట్ దేవేందర్, మహేందర్, రాజ్‌కుమార్ తదితర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. నిత్యం దైనందిన కార్యక్రమాల్లో బిజీగా ఉండే అధికారులు, ఉద్యోగులు ఒక్కచోట చేరి యోగా చేయడం అందరినీ ఆకట్టుకుంది.

సికింద్రాబాద్, జూన్ 21 (ఆంధ్రజ్యోతి)



సీతాఫల్‌మండిలో యోగాసనాలు వేస్తున్న కార్పొరేటర్ సామల హేమ తదితరులు



పీవీ మార్గ్‌లో గల సంజీవయ్య పార్క్‌లో నిర్వహించిన 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలలో యోగాసనాలు వేస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ, అధికారులు



వారాసిగూడలో యోగా వేడుకల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు రవిప్రసాద్‌గౌడ్ తదితరులు



మేడిబావిలో యోగాసనాలు వేస్తున్న బీజేపీ ప్రధానకార్యదర్శి మేకల సారంగపాణి



వారాసిగూడ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన యోగా వేడుకల్లో ఆసనాలు వేస్తున్న ఏసీపీ జైపాల్‌రెడ్డి



యోగా దినోత్సవం సందర్భంగా క్లాసిక్ గార్డెన్‌లో యోగా చేస్తున్న తెలంగాణ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ (టీసీఈఐ)



పికెట్ గార్డెన్‌లో యోగా చేస్తున్న కంటోన్మెంట్ ముఖ్యకార్యనిర్వహణాధికారి డి.మధుకర్ నాయక్, అధికారులు, ఉద్యోగులు



పద్మారావునగర్ పార్క్‌లో యోగా చేస్తున్న యోగ సాధకులు



యోగాసనాలు వేస్తున్న ఆంధ్ర మహిళా సభ స్కూల్ ఆఫ్ ఇన్ఫర్మాటిక్స్ విద్యార్థులు



క్రీడాకారులు, స్థానికులతో కలిసి యోగా చేస్తున్న కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్

హాస్టళ్లలో సౌకర్యాలు మెరుగుపర్చాలి

- వార్డెన్లు అందుబాటులో ఉండాలి
- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

హైదరాబాద్ సిటీ, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): విద్యా సంవత్సరం ప్రారంభమైనందున హాస్టళ్లలో విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలను మెరుగుపర్చాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం ప్రభుత్వ వసతి గృహాల నిర్వహణపై వార్డెన్లు, నాలుగో తరగతి సిబ్బందికి ఒకరోజు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలో విద్యా వ్యవస్థ బాగుంటుందనే నమ్మకంతో తల్లిదండ్రులు తమ పిల్లలను మహాత్మా జ్యోతిబాపూలే లాంటి వసతి గృహాలకు పంపిస్తున్నారన్నారు. జిల్లాలో 50 సంక్షేమ హాస్టళ్లుండగా.. అందులో 7వేలకు పైగా విద్యార్థులు ఉన్నారని, వసతి గృహాల్లోని సంక్షేమ అధికారులు సామాజిక బాధ్యతగా పనిచేస్తూ పిల్లలకు క్రమశిక్షణ, మంచి ఆహారం, నాణ్యమైన విద్య అందించి వారి ఎదుగుదలకు కృషి చేయాలన్నారు. విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్



మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

వసతి, సౌకర్యాలు అందేలా చూడాలన్నారు. హాస్టళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. వృత్తి నిబద్ధతతో పనిచేసే అధికారులకు ప్రోత్సాహకాలు అందిస్తామని, నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, డీఆర్ఓ వెంకటాచారి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి జి.ఆశన్న, డిప్యూటీ డీఎంహెచ్ఓ బిర్జిస్ ఉన్నిసా, యాకుత్‌పురా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆయేషా, వసతి గృహాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బోనాల ఉత్సవ కమిటీల్లో శివసత్తులకు ప్రాతినిధ్యం కల్పించాలి

- మంత్రికి జోగిని శ్యామల విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): ఆషాడబోనాల జాతర నిర్వహణకు ఏర్పాటు చేసే ఉత్సవ కమిటీల్లో శివసత్తులకు ప్రాతినిధ్యం కల్పించాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను శివసత్తుల సంక్షేమ సంఘం అధ్యక్షురాలు జోగిని శ్యామల విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సచివాలయంలో మంత్రిని శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఆషాడ బోనాల్లో ప్రజలు, శివసత్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా బోనాలు నిర్వహించాలని కోరారు. శివసత్తులకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయాలన్నారు. బోనాల ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటుతున్న శివసత్తుల సంక్షేమ సంఘానికి ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలని మంత్రిని కోరారు. సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన మంత్రి కొండా సురేఖ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



సికింద్రాబాద్‌లోని రాణీగంజ్‌లో గుజరాతి హైస్కూల్ లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ ల్యాండ్ (హైదరాబాద్), రాంకీ ఫౌండేషన్, కిమ్స్ ఫౌండేషన్, పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన యోగా వేడుకల్లో విద్యార్థులు

యోగాతో శారీరక, మానసిక పునరుజ్జీవం

- దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్
- రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



యోగాసనాలు ఆచరిస్తున్న రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్, ఇతర ఉన్నతాధికారులు

హైదరాబాద్ సిటీ, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): శారీరక, మానసిక పునరుజ్జీవానికి యోగా ప్రక్రియ ఎంతగానో దోహదపడుతుందని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం సికింద్రాబాద్ రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో రైల్వే ఉద్యోగులు, ఉన్నతాధికారులు యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా జీఎం జైన్ మాట్లాడుతూ.. యోగ సాధనను క్రమం తప్పకుండా అభ్యాసం చేయాలని, ఆరోగ్యంతో పాటు అంతర్గత శాంతిని పొందేందుకు యోగ సాధనను నిత్యం కొనసాగించాలని సిబ్బందికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ పి.కిషోర్ బాబు, సీనియర్ పీఆర్వో అనిల్‌కుమార్, పీఆర్వో రాజేశ్, వివిధ విభాగాలకు చెందిన అధికారులు, ఉద్యోగుల పాల్గొన్నారు. జోన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో అధికారులు కూడా యోగా దినోత్సవంలో పాల్గొనేందుకు వీలుగా ఈ ప్రోగ్రామ్ యొక్క ప్రత్యక్ష ప్రసారం చేశారు. వ్యక్తిగత, సమాజం శ్రేయస్సు కోసం యోగాపై దృష్టి కేంద్రీకరించడమే ఈ ఏడాది యోగదినోత్సవం ప్రధాన ఉద్దేశ్యంగా అధికారులు తెలిపారు.

నిరుద్యోగ విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

- ఓయూ జేఏసీ విద్యార్థి నాయకుడు మోతీలాల్ నాయక్

తార్నాక, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 6 నెలలు గడుస్తున్నా నిరుద్యోగ విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఓయూ జేఏసీ విద్యార్థి నాయకుడు మోతీలాల్ నాయక్ అన్నారు. నిరుద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ శుక్రవారం నిరుద్యోగ విద్యార్థులతో కలిసి ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగా డీఎస్సీని ప్రకటించాలని, గురుకులల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని, గ్రూప్ 2, 3 పోస్టులను పెంచి నిరుద్యోగులకు న్యాయం చేయాలని ఎన్నిసార్లు మంత్రులకు వినతి పత్రాలు ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం 48గంటల్లో నిరుద్యోగుల డిమాండ్ల పరిష్కారానికి కృషి చేయకపోతే నిరుద్యోగ విద్యార్థులతో కలిసి ఆమరణ నిరాహార దీక్ష చేపడుతానని హెచ్చరించారు.



లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే శ్రీగణేశ్

మారేడుపల్లి, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీగణేష్ సూచించారు. కంటోన్మెంట్ పికెట్ గ్రౌండ్‌లో శుక్రవారం మారేడుపల్లి, తిరుమలగిరి, సికింద్రాబాద్ మండలాల పరిధిలోని దరఖాస్తు చేసుకున్న 152 మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి కింద మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను శ్రీగణేష్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అన్నివర్గాల ప్రజలు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ తహసీల్దార్లు పాండునాయక్, అశోక్, మారేడుపల్లి మడలం డీటీ శివకుమార్‌లతో పాటు నాయకులు శ్రీరామ్, ఆనంద్, పెద్దల నరసింహ యాదవ్, సి.సంతోష్ యాదవ్, బద్రీనాథ్ యాదవ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

లాల్‌దర్వాజా బోనాల నిర్వహణకు స్పెషల్ ఆఫీసర్‌ను నియమించాలి

- మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఫోర్‌మెన్ కమిటీ చైర్‌పర్సన్ల వినతి

హైదరాబాద్, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): లక్షలాది మంది భక్తులు పాల్గొనే లాల్‌దర్వాజా మహంకాళి బోనాల పండుగ నిర్వహణకు దేవాదాయ శాఖ నుంచి ప్రత్యేక అధికారిని నియమించాలని ఆలయఫోర్‌మెన్ కమిటీ చైర్‌పర్సన్స్ వి.సురేందర్ ముదిరాజ్, సి.శివకుమార్ యాదవ్‌లు రాష్ట్రపర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును కోరారు. కొంతకాలం నుంచి భక్తులు సమర్పించిన కట్నకానుకల వ్యవహారంలో భారీ ఎత్తున గోల్‌మాల్ జరిగిందని, ఈ విషయంలో పలు పర్యాయాలు దేవాదాయ శాఖ అధికారులు నోటీసులు పంపినప్పటికీ ఆదాయ-వ్యయాల వివరాలు సమర్పించకుండా సెల్ఫ్ కమిటీ సభ్యులు అటు ప్రభుత్వాన్ని, ఇటు కోర్టును తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు. బ్లాక్ లిస్టుల పేరుతో ఆలయానికి వచ్చే భక్తులను బెదిరింపులకు గురిచేస్తున్నారని తెలిపారు. కాగా లాల్‌దర్వాజా బోనాల వేడుకల నిర్వహణపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి జూపల్లి కృష్ణారావు దేవాదాయ శాఖ కమిషనర్‌ను ఆదేశించారు.

ఎమ్మెల్యే తలసానికి గుత్తా సుఖేందర్ పరామర్శ

మారేడుపల్లి, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు తలసాని శంకర్ యాదవ్ మరణించగా, శుక్రవారం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎం.ఎస్ ప్రభాకర్ రావులు వెస్ట్ మారేడుపల్లిలోని శంకర్ యాదవ్ నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా శంకర్ యాదవ్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం శ్రీనివాస్ యాదవ్, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలిపారు.



తలసాని శంకర్ యాదవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ప్రముఖులు

ప్రొఫెసర్ జయశంకర్‌కు నివాళి



అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో పలు కూడళ్ల వద్ద ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బౌద్ధనగర్, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ పదమూడవ వర్ధంతి వేడుకలు శుక్రవారం పార్శిగుట్ట బాపూజీనగర్‌లో గ్రేటర్ హైదరాబాద్ మనుమయ సంఘం ఆధ్వర్యంలో జరిగాయి. తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు వేములవాడ మదన్‌మోహన్, రాష్ట్ర మనుమయ సంఘం ప్రధానకార్యదర్శి రాళ్లబండి విష్ణు, కార్యదర్శి కొండాచారిలు ముఖ్యఅతిథులుగా హాజరై జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ అసెంబ్లీ పరిసరాల్లో 121అడుగుల జయశంకర్ విగ్రహాన్ని పెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పుల్లోడి అశోక్ చారి, ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. సీతాఫల్‌మండి ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి స్థానిక కార్పొరేటర్ సామల హేమ, గోపాల్ కృష్ణ, బాలాజీ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



జయశంకర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు వేములవాడ మదన్‌మోహన్ తదితరులు



బోయిగూడలోని జయశంకర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డివిజన్ కార్పొరేటర్ హేమలత

హమాలీబస్తీలో ఇళ్లను స్థానికులకు కేటాయించాలి

- హమాలీబస్తీవాసులు

బౌద్ధనగర్, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ నియోజకవర్గంలోని హమాలీబస్తీలో ప్రభుత్వం నిర్మించిన ఆరవై ఇళ్లను వెంటనే స్థానికులకు కేటాయించే విధంగా కృషి చేయాలని గృహనిర్మాణ పరిరక్షణ కమిటీ సభ్యులు, లష్కర్ సాధన సమితి కమిటీ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సీతాఫల్‌మండి కార్యాలయంలో గృహ నిర్మాణ పరిరక్షణ కమిటీ సభ్యులు, లష్కర్‌సాధన సమితి కమిటీ అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. లష్కర్‌సాధన సమితి కమిటీ చొరవ తీసుకుని ఇళ్లు మంజూరు అయ్యేటట్లు కృషి చేయాలని వారు కోరారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌తో మాట్లాడి సాధ్యమైనంత తొందరలో ఇళ్లను మంజూరు చేసేలా కృషి చేస్తామని అధ్యక్షుడు పవన్‌కుమార్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు అంజయ్య, రవి, నర్సింగరావు, లష్కర్ సాధన సమితి కమిటీ సభ్యులు బాలరాజ్‌యాదవ్, మిట్టపల్లి బాబురావు, జగదీష్‌గౌడ్, శైలేందర్, కృష్ణముదిరాజ్, అశోక్‌చారి పాల్గొన్నారు.

గాంధీలో జూనియర్ డాక్టర్ల నిరసన

24లోగా డిమాండ్లను పరిష్కరించాలని అల్టిమేటం

అడ్డగుట్ట, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): జూడాల డిమాండ్లను పరిష్కరించకుంటే ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని గాంధీ ఆస్పత్రి జూనియర్ వైద్యులు హెచ్చరించారు. గాంధీ ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ వైద్యులు నల్లదుస్తులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జూడా నాయకులు మాట్లాడుతూ జూడాలకు గ్రీన్ ఛానల్ సకాలంలో చెల్లించాలని, సూపర్‌స్పెషాలిటీ సీనియర్ రెసిడెంట్‌లకు సరైన గౌరవ వేతనం, తెలంగాణలో ఏపీ విద్యార్థులకు 15 శాతం రిజర్వేషన్‌లను తొలగించాలి, సర్కారు ఆస్పత్రుల్లో సౌకర్యాలు కల్పించాలి, ఉస్మానియా ఆస్పత్రిని తొలగించి కొత్త ఆస్పత్రిని నిర్మించాలని డిమాండ్లు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. తమ డిమాండ్లను ఈనెల 24 వరకు పరిష్కరించకపోతే సమ్మెకు సిద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

- ఏవీ స్వామి

అడ్డగుట్ట, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలని ఎంవీ ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ ఏవీఎం.స్వామి అన్నారు. శుక్రవారం అడ్డగుట్టలోని బాబు జగ్జీవన్‌రాం కమ్యూనిటీహాలులో నిర్వహించిన బాలల హక్కుల పరిరక్షణ వేదిక మండల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలలు పునఃప్రారంభమైన సందర్భంగా బడిబాట కార్యక్రమాలు చేపట్టినప్పటికీ మండలంలో బడికి ఇంకా 159 మంది డ్రాప్‌ఔట్ పిల్లలు దూరంగా ఉన్నారని, ఈ పిల్లలు పలు దుకాణాల్లో, రిపేర్ షాపుల్లో పనిచేస్తున్నారన్నారు. బాలకార్మికులను విముక్తి చేసి బడికి పంపే ప్రయత్నం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మీనారాయణ, మాజీ సీఆర్‌పీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ సత్తయ్యగౌడ్, మండల సీఆర్‌పీఎఫ్ కన్వీనర్ ప్రవీణ్, సభ్యులు అజయ్ బాబు, రౌతు రాజయ్య, మల్లేష్, గోపి, సీపీఐ సికింద్రాబాద్ జోన్ కార్యదర్శి కాంపెల్లి శ్రీనివాస్, నాగరాజు, సీపీఎం సికింద్రాబాద్ జోన్ కార్యదర్శిఆర్.మల్లేష్, రాజయ్య, వీరయ్య, నాగరాజ్, జ్యోతి సందీప్, ఎంవీ ఫౌండేషన్ సంస్థ ముఖ్య సభ్యులు సువర్ణ, భాగ్య, లావణ్య, సౌజన్య, సుమలత, లావణ్యలు పాల్గొన్నారు.